నవభూమి
www.navabhoomi.in
6
హైదరాబాద్
ఆదివారం
25, మే2025

# ఎస్‌కె యూనివర్సిటీలో యోగ కార్యక్రమం



**అనంతపురం మే 24 నవభూమి** అంతర్జాతీయ యోగ దినోత్సవం (జూన్ 21 ,2025 .)కార్యక్రమం లో భాగంగా యోగాంధ్ర " మాసోత్సవం (21/5/2025 నుండి 21/6/2025)కార్యక్రమం నాల్గవ రోజు అనంతపురం నందు శ్రీ కృష్ణ దేవరాయ విశ్వవిద్యాలం నందు యోగ కార్యక్రమం ఉదయం 7గంటల నుండి 8 గంటల వరకు నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ బి అనిత ,జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి , యోగాంధ్ర కార్యక్రమం జిల్లా నోడల్ అధికారి డా. ఈ .బి. దేవి ఇరువురు యోగ యొక్క ప్రాముఖ్యత గూర్చి యోగ లో పాల్గొన్న వారికి తెలియపరిచారు .అలాగే కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వల ఆదేశాలు మేరకు "యోగ ఫర్ వన్ ఎర్త్ , వన్ హెల్త్ "అన్న నినాదం యోగాఫర్ సెల్ఫ్ అండ్ యోగ ఫర్ సోసైటీ"అన్న లక్ష్యం తో ఈ నెల మే 21 తేదీ నుండి జూన్ 21 అంతర్జాతీయ యోగ దినోత్సావం వరకు జిల్లా యందు ప్రతి రోజు జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు యోగ తరగతులు వివిధ ప్రాంతాలలో నిర్వహించడం జరుగుతుందని అలాగే యోగ ద్వారా అనేక రకాల జబ్బులను ముందుగానే నివారించుకోవడం జరుగుతుందని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా యోగ చేసుకోవాలని దీని వలన మానసిక , శారీరక ఆరోగ్యం పొందడం జరుగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రెక్టర్ ప్రొఫెసర్ జి వెంకట నాయుడు ,రిజిస్టర్ రమేష్ బాబు ,స్పోర్ట్స్ బోర్డు సెక్రెటరీ బి జెస్సీ ,కళాశాల ప్రిన్సిపాల్స్ ,బోధన బోధనేతర సిబ్బంది ,ఆయుష్ జిల్లా అధికారి , డా రామ్ కుమార్ , యోగ మాస్టర్లు గురురాజారావు , కృష్ణవేణి ,డెమో త్యాగరాజ్ , ఆరోగ్య బోధన అధికారి గంగాధర్ , జిల్లా స్పోర్ట్స్ అధికారి అనిల్ మొదలగువారు పాల్గొన్నారు.

## వర్షపు నీరు పడకుండా జెసిబితో పనులు



**దెందులూరు మే 24 నవభూమి** దెందులూరు మండలం మసీదుపాడు గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ పూడిక పోవడం వల్ల ఆ వాటర్ మొత్తం మసీదు గ్రామంలో రోడ్లపైకి వచ్చుచున్నదని మసీదుపాడు గ్రామ ప్రజలు మరియు గ్రామ పెద్దలు అడిగిన వెంటనే డ్రైనేజీ వ్యవస్థ క్లీనింగ్ కు జెసిబి ని పంపించిన దెందులూరు తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు పంపించారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం ఆధ్యక్షులు చమ్మలమూడి రాము , కొరపాటి రవి చల్ల బసవయ్య , గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## రెండు కుటుంబాల్ని రెండు మనసుల్ని రెండు జీవితాల్ని ఒకటి చేసేది పెళ్లి

**-కుటుంబ వ్యవస్థ మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది**

**-కొల్లేరు సంక్షేమ సమితి చైర్ పర్సన్ ముంగర ఉమాదేవి**



**దెందులూరు మే 24 నవభూమి** జీవితంలో పెళ్లి చాలా ప్రాముఖ్యత కలిగినదని రెండు కుటుంబాలను రెండు జీవితాలను రెండు మనసులను ఒకటి చేసేదే పెళ్లి అని అలాంటి వివాహ వ్యవస్థ బలోపేతానికి కుటుంబ వ్యవస్థ ఉమ్మడి కుటుంబ వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ దెందులూరు నియోజకవర్గం మహిళ సీనియర్ నాయకురాలు, పైడి చింతపాడు గ్రామానికి చెందిన కొల్లేరు ఆడపడుచు కొల్లేరు సంక్షేమ సమితి చైర్పర్సన్ ముంగర ఉమాదేవి అన్నారు. కైకలూరు నియోజకవర్గం కొవ్వాడ లంక గ్రామానికి చెందిన ఏలూరు వన్ టౌన్ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ మోరు రాధాకృష్ణ కుమారుడు వివాహానికి కొల్లేరు సంక్షేమ సమితి చైర్పర్సన్ ఉమాదేవి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం దెందులూరు నియోజకవర్గం లోని గుడివాకలంక గ్రామానికి చెందిన చిట్టి బొమ్మ కొండలరావు కుమార్తె వివాహానికి కొల్లేటి సంక్షేమ సమితి చైర్పర్సన్ ముంగర ఉమాదేవి హాజరై వారిని ఆశీర్వదించి పెళ్ళికానుకుని అందజేశారు. సంతోషంగా జీవితాంతం హ్యాపీగా ఉండాలని వారిని ఆశీర్వాదించారు

## ఉండ్రాజవరంలో ఆంజనేయస్వామి ఆలయం వద్ద భారీ అన్నదానం


**పాల్గొన్న వందలాది మంది భక్తులు**



**దెందులూరు మే 24 నవభూమి** మండలంలోని పోతునూరు శివారు ఉండ్రాజవరం గ్రామంలోని అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద అనుమతి జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగి శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా ఉండ్రాజవరం గ్రామ అభయ ఆంజనేయ స్వామి కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమలపాకులతో అర్చన నిర్వహించారు అనంతరం ఉండ్రాజవరం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదానం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో ఉండ్రాజవరం గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొండలరావు పాలెంలో ఘనంగా ముగిసిన హనుమజ్జయంతి ఉత్సవాలు

**దెందులూరు మే 24 నవభూమి** దెందులూరు నియోజకవర్గం లోని పెదవేగి మండలం కొండలరావు పాలెం గ్రామంలోని నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో హనుమజ్జయంతి సందర్భంగా కొండలరావు పాలెం గ్రామ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో హనుమంతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడు రోజులు పాటు కోలాటం భజనలు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు భక్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. హనుమంతుని కొండలరావు పాలెం గ్రామ ప్రముఖులు పాలడుగు నరసింహారావు, శేఖర్ తోపాటు పలువురు ప్రముఖులు ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు



### ప్రపంచంలో అద్భుతాలపై గ్రంథాలయంలో

# విద్యార్థులకు అవగాహన

◆ **పెదపాడు గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు**



**దెందులూరు మే 24 నవభూమి** పెదపాడు శాఖా గ్రంథాలయం నందు ఉచిత విజ్ఞాన వేసవి శిబిరంలో భాగంగా శనివారం విద్యార్థిని విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ ఆరవల్లి రంగారావు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆధునిక ప్రపంచంలో 7 అద్భుతాలు గురించి విపులంగా వివరించి వాటిలో 1)"సిడ్నీ నృత్య,నాటిక ప్రదర్శనశాల" ఈ ప్రత్యేక భవనం ఆస్ట్రేలియాలోని దర్శనీయాల్లో అత్యంత ప్రసిద్ధి చెందినది.2)" ఛానల్ టన్నెల్" సముద్రంగుండా నిర్మించిన సొరంగాలో ఇంగ్లాండ్ ఛానల్ గుండా నిర్మించిన సొరంగం(టన్నేల్) చాలా పొడవైనది.3)"హాన్ సాయ్ విమానాశ్రయం" జపాన్ దేశంలోని ఒసాకా ఖాతంలో హన్ సాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం ఉన్నది. 4)"కాంకార్డ్ విమానం" ప్రపంచంలో ధ్వనికంటే వేగంగా పయనించే ప్రయాణికుల ఏకైక విమానం.5)" అశ్వాన్ డామ్" నైల్ నదిపై నిర్మింపబడినది.ఈ డ్యామ్ (ఆనకట్ట)చాలా పెద్దది సదాశయంలో నిర్మింపబడినది.6)"సియర్స్ టవర్"అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో,చికాగోలో 110 అంతస్తుల బ్రహ్మాండమైన భవనం.7)"కెన్నడి స్పేస్ సెంటర్" అపోలో అంతరిక్ష కార్యక్రమాల్లో 1960,1970 లలో చంద్రునివద్దకు మానవులను పంపిన కారణంగా ప్రపంచంలోని అందరికీ బాగా తెలిసిన కేంద్రం అని తెలియజేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులచే"గురుదక్షిణ" అనే బాలల కథల పుస్తకం నుండి"అందని సహాయం!" అనే కథను చదివించడం, కథలు చెప్పించడం,పుస్తక సమీక్ష చేయించడం జరిగినది.తర్వాత ఆటవిడుపులో భాగంగా విద్యార్థుల చేత" కోకో"ఆట గురించి వివరించి, ఆడించడం జరిగినది.ఈ కార్యక్రమమునకు 13 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనినారు ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి శ్రీ దుగ్గిపోగు జాన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు అల్పాహారమును గ్రంథ పాలకుడు దుగ్గుపోగు జాన్ బాబు అందించారు. అనంతరం గ్రంథాలయం చుట్టూ ఉన్న పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమాన్ని విద్యార్థులతో కలిసి నిర్వహించారు



### కొల్లేరులో గ్రామాల అభివృద్ధితో పాటు పర్యాటకాన్ని సైతం

# మరింత అభివృద్ధి చేస్తాం

◆ **దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ వెల్లడి**



**దెందులూరు మే 24 నవభూమి** ఏలూరు రూరల్ మండలం గుడివాకలంక వద్ద గల మాధవాపురం పక్షుల ఆవాస కేంద్రం వద్ద అధ్వాన్న స్థితిలో ఉన్న గట్లను "రూ- అర్బన్" నిధులతో చేపట్టిన గట్ల బలోపేత పనులను పర్యవేక్షించిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్. కొల్లేరు గ్రామాల ప్రజల సమస్యలను పరిష్కరించి , వారి గ్రామాలను అభివృద్ధి చేయడంతో పాటు కొల్లేరు లోని మాధవాపురం పక్షుల ఆవాస కేంద్రాన్ని కూడా మరింత అభివృద్ధి చేసి పర్యాటక రంగాన్ని కూడా ప్రోత్సహించేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ తెలిపారు.ఏలూరు రూరల్ మండలం లోని మాధవాపురం పక్షుల ఆవాస కేంద్రం వద్ద రూ- అర్బన్ నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ మాధవాపురం పక్షుల ఆవాస కేంద్రం వద్ద గల చెరువులో నిత్యం నీరు ఉండడం వల్ల గట్లు పూర్తిస్థాయిలో బలహీనపడి అధ్వాన స్థితికి చేరుకున్నాయని, తద్వారా పక్షుల ఆవాస కేంద్రానికి సందర్శన కోసం వచ్చే పర్యాటకులు కూడా తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారని, అందుకోసం రూ అర్బన్ ద్వారా నిధులను కేటాయించి మాదవాపురం పక్షుల ఆవాస కేంద్రం వద్ద గట్లను బలోపేతం చేయడంతో పాటు యగ్మొంటెన్ స్టాండ్లను కూడా ఏర్పాటు చేసే విధంగా అటవీ శాఖ వన్యప్రాణి సంరక్షణ విభాగం నియమాలకు లోబడి రూ అర్బన్ నిధుల ద్వారా పనులు కేటాయించడం జరిగిందని, అదేవిధంగా వర్షాలు సమీపిస్తున్న నేపథ్యంలో పనులను కూడా సత్వరమే పూర్తి చేసేలా గుత్తేదారు సంస్థ ప్రతినిధులను కూడా ఆదేశించడం జరిగిందని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ ఆయనతోపాటు టిడిపి నేత నేతల రవి, ఏలూరు రూరల్ మండలం అధ్యక్షులు నంబూరి నాగరాజు, పలువురు టిడిపి నేతలు ఉన్నారు


### అనంత ప్రభుత్వాసుపత్రిలో

# విశ్రాంతి ధామమ్‌కి భూమి పూజ

◆ **కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వాసుపత్రుల్ని మారుస్తున్నాం**

◆ **విశ్రాంతి ధామమ్ భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి**

◆ **త్వరలో 1200పడకల ఆసుపత్రికి మారుస్తామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**



**అనంతపురం మే24 నవభూమి** ప్రభుత్వాసుపత్రిలో రోగుల అటెండర్ల సౌకర్యం కోసం రాష్ట్రంలో మూడవ విశ్రాంతి ధామమ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అనంతపురం జిల్లా ప్రభుత్వాసుపత్రిలో ఈ విశ్రాంతి ధామమ్ నిర్మాణానికి ఇవాళ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో అహుడా చైర్మన్ టీసీ వరుణ్, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, మాజీ ఎంపీ సైపుల్లా, బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ తో పాటు ప్రభుత్వాసుపత్రి వైద్యులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. 75 లక్షల రూపాయలతో విశ్రాంతి ధామమ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగుల అటెండర్లు పడుతున్న ఇబ్బందులు చూసి ఇలాంటి విశ్రాంతి ధామమ్ నిర్మించాలని ఎంపీని కోరగా.. ఆయన తన ఫండ్స్ నుంచి నిధులు ఇచ్చారన్నారు. ప్రస్తుతం 560 పడకల ఆసుపత్రిగా ఉన్నప్పటికీ 1200 మంది చికిత్సలు అందుతున్నాయన్నారు. 2500 మంది అవుట్ పేషెంట్లు వస్తున్నారన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి 1200 పడకల ఆసుపత్రిగా మార్చాలని కోరినట్టు చెప్పారు. కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వాసుపత్రులు మారుస్తున్నామన్నారు. ప్రస్తుతం నిర్మిస్తున్న విశ్రాంతి ధామమ్ ఫస్ట్ ఫ్లోర్ లో ముంబై తరహాలో డార్మెట్రి కూడా నిర్మిస్తామన్నారు. నామ మాత్రపు ఛార్జీలతో అటెండర్లు ఉండేలా చూస్తామన్నారు. ఇంకా మిగిలిన ఆసుపత్రిలో కూడా ఇలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని దగ్గుపాటి విజ్ఞప్తి చేశారు. మరోవైపు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఇలాంటి విశ్రాంతి ధామమ్ మూడవదిగా చెప్పారు. రోగులు అటెండర్లు ఆసుపత్రి ప్రాంగణంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని... అందుకే దీనిని తీసుకొచ్చామన్నారు. మిగిలిన ఆసుపత్రిలో కూడా ఇలాంటివి నిర్మించే విధంగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతామన్నారు. విశాఖ, తిరుపతి తర్వాత అనంతపురంలో ప్రభుత్వ ఆసుపత్రిలో తల్లిపాల కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు. అలాగే సెంట్రల్ ల్యాబ్ కూడా నిధులు కేటాయించినట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఇంకా పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి ఇక్కడ రోగులకు మెరుగైన సౌకర్యాలు అందే విధంగా చూస్తామన్నారు



## రైతులకు సాగునీటికి ఇబ్బంది లేకుండా గోదావరి కాలువ ముందస్తు పనులు ప్రారంభం



**దెందులూరు మే 24 నవభూమి** తెలుగుదేశం, జనసేన కూటమి ప్రభుత్వం రైతుల అభివృద్ధి సంక్షేమం కోసం పూర్తి స్థాయిలో పనిచేస్తుందని రైతులకు సాగునీటికి ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు అన్నారు. శనివారం దెందులూరు మండలం గుండుగోలను సింగవరం వద్ద గోదావరి కాలవలో పూడికతీత పనులను ఉంగుటూరు శాసనసభ్యులు ధర్మరాజు దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ గోదావరి కాల్వ డిసి సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు డీసీ చైర్మన్ వెలమాటి రాంబాబు, సత్యనారాయణపురం సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు పర్వతనేని రంగారావు, పోతునూరు సాగునీటి సంఘం అధ్యక్షులు చలసాని రాంబాబు, గుండుగోలు సాగునీటి సంఘం అధ్యక్షులతో కలిసి గోదావరి కాలువలో పూడికతీత తీసే పనులను శాసనసభ్యులు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భీమడోలు మాజీ ఎంపీపీ సిరిబత్తిన కొండబాబు, తెలుగుదేశం పార్టీ యువత నాయకుడు పట్నాల ప్రసాద్ జనసేన టిడిపి నాయకులు ఉన్నారు

## అభయాంజనేయ స్వామి ఆలయంలో స్వామివారి దర్శించుకున్న టిడిపి మండల అధ్యక్షుడు

**మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు**



**దెందులూరు మే 24 నవభూమి** దెందులూరు నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాల్లో భక్తులు పెద్ద ఎత్తున ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామంలోని గౌడ వీధిలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలకు దెందులూరు మండల టిడిపి అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వీరికి గాలాయగూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు, జనసేన పార్టీ ముఖ్య నాయకులు పూజారి వెంకటరత్నం నాయుడు, నాయి బ్రాహ్మణ సాధికార దెందులూరు నియోజకవర్గం అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వరరావు కొండ, పూజారి రాజశేఖర్,దోరేపల్లి రమేష్, పూజారి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్. మద్దా దయానంద రాజు, మేక నాగన్న, పామర్తి వెంకటేశ్వరరావు, మిద్దే ధర్మయ్య, మట్టా సత్యనారాయణ లో వేద పండితులతో పూర్ణకుంభంతో దెందులూరు మండల అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబుకు శాలువ పూలదండ బొకేనా అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆభయాంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాలాయగూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ జనసేన భాజాపా కూటమి సభ్యులు పాల్గొన్నారు

## పోతునూరు గ్రంథాలయంలో విద్యార్థులకు శిక్షణ

**దెందులూరు మే 24 నవభూమి** పోతులూరి శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులలో భాగంగా 19 మంది విద్యార్థులకు నీతి కదలని చెప్పడం జరిగిందని పోతునూరు గ్రంథాలయ గ్రంథ పాలకుడు జి రాంబాబు తెలిపారు. శనివారం పోతునూరు గ్రంథాలయంలో 19 మంది విద్యార్థులకు శిక్షణ తరగతుల్లో భాగంగా విద్యార్థులకు కొద్దిసేపు పుస్తకాలు చదివించి నీతి కథలను వివరించడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోతునూరు గ్రంథ పాలకుడు జి రాంబాబు సూచించారు










## పసుపు పండుగ మహానాడుకు మైనారిటీ సోదరులు పెద్ద సంఖ్యలో తరలిరావాలి

**గుంటూరు, మే 24 (నవభూమి)** ఈ నెల కడపలో 27, 28, 29 తేదీల్లో కడపలో జరగనున్న మూడు రోజుల పసుపు పండుగ మహానాడులో మైనారిటీ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి షేక్ మొహమ్మద్ ఖలీలుద్దీన్ కోరారు. అన్న ఎన్టీఆర్ జయంతి సందర్భంగా జరగనున్న ఈ మహానాడు పార్టీకి ఒక పండుగ వలె ఉంటుందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ పేదలు, బడుగు బలహీన వర్గాల కోసం స్థాపించిన తెలుగుదేశం పార్టీ, ఆవిర్భావం తరువాత కేవలం ఆరు నెలల్లోనే అధికారంలోకి రావడం ద్వారా చరిత్ర సృష్టించిందని గుర్తు చేశారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఎన్టీఆర్‌దేనని అన్నారు. ఈ సంక్షేమ ధారను కొనసాగిస్తూ అభివృద్ధి, సంక్షేమ పరంగా తెలుగు రాష్ట్రాలను ముందుకు నడిపించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దని ప్రశంసించారు. ఐటీ రంగానికి బాటలు వేసిన దూరదృష్టి గల నాయకుడు చంద్రబాబు గారే అని, అమరావతి నగర నిర్మాణం వంటి గొప్ప కార్యాలను చేపట్టారని కొనియాడారు. దేశంలో నిజమైన సెక్యులర్ పార్టీగా తెలుగుదేశం పార్టీ నిలిచిందని, 2019-2024 జగన్ పాలనలో మైనారిటీలకు ఎదురైన కష్టకాలంలో కూడా మైనారిటీలు టీడీపీకి అండగా నిలిచారని తెలిపారు. 2024లో అధికారంలోకి రావడంలో మైనారిటీల పాత్ర ఎంతో కీలకమైందని చెప్పారు. ఈ నేపథ్యంలో మైనారిటీ సోదరులు అందరూ కలిసి ఈ మహానాడును జయప్రదం చేయాలని, పార్టీ బలోపేతానికి తోడ్పడాలని ఖలీలుద్దీన్ పిలుపునిచ్చారు.

## ఏపూరి గ్రామంలో ఘనంగా దాసాంజనేయ స్వామి జయంతి వేడుకలు





**దెందులూరు మే 24 నవభూమి** పెదపాడు మండలం ఏపూరు గ్రామంలోని శ్రీ సీతారామ సమేత దాసాంజనేయ స్వామి వారి హనుమాన్ జయంతి మరియు వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు, స్థానిక కూటమి నాయకుల ఆధ్వర్యంలో దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారికి ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అర్చనల అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారికి ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దెందులూరు ఏఎంసీ చైర్మన్ గారపాటి రామ సీత , పెదపాడు మాజీ ఎంపీపీ మోరు శ్రావణి, అప్పనవిడు తెలుగుదేశం పార్టీ నాయకులు హనుమాన్ జంక్షన్ అప్పన వీడు ఆంజనేయ స్వామి ఆలయ దేవస్థానం కమిటీ చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు, సహా పలువురు స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## దెందులూరులో పరిశుద్ధ శుదీకరణ మాత మహోత్సవాలు



**దెందులూరు మే 24 నవభూమి** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి దేవుని యందు భయభక్తులు కలిగి మంచి మార్గంలో మాత్రమే ఏసుక్రీస్తుకి ఇష్టమైన రీతిలో జీవనం కొనసాగించాలని దెందులూరు ఆర్పిఎం విచారణ గురువు రెవ ఫాదర్ అమ్మన్ రాజా అన్నారు. శనివారం మండల కేంద్రమైన దెందులూరు లోని పరిశుద్ధ శుద్ధికరణ మాత మహోత్సవాలు దెందులూరు ఆర్.సి.యం గురువు అమ్మన్ రాజా సహాయక గురువులు కళ్యాణ్, మరియు కన్య స్త్రీ లు, కౌన్సిలర్ సభ్యులు క్రైస్తవుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా కనుల పండుగగా పరిశుద్ధ శుద్ధికరణ మాత పల్లకి ఊరేగింపు కార్యక్రమం జరిగింది. క్రైస్తవులు కన్యస్త్రీలు సంఘ పెద్దలు దెందులూరు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా దెందులూరు గ్రామ ప్రజలందరి కోసం యువత విద్యార్థులు రైతుల కోసం అందరూ బాగుండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## ఆరోగ్యశ్రీలో రోగి రిపోర్టులు చూపించని.. ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### బీజేపి నెల్లూరు జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్



**నెల్లూరు,మే 24,(నవభూమి)::** ఆరోగ్యశ్రీ పథకంలో ఆపరేషన్ చేయించుకున్న రోగులకు,వారి వైద్య రిపోర్టులను చూసే హక్కు ఉన్నదని.. రోగికి రిపోర్ట్ చూపించని ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపి జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు ఈ హక్కును విస్మరించి,రోగుల చేతికి వారి రికార్డులు ఇవ్వడం లేదని,కనీసం చూసేదానికి కూడా నిరాకరిస్తున్నారనీ,అలాంటి ఆసుపత్రులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వైద్య సేవలలో పారదర్శకత అవసరం అని,రోగి తన ఆరోగ్య వివరాలను తెలుసుకునే హక్కును నిరాకరించడం అనేది ప్రాథమిక మానవ హక్కుల ఉల్లంఘన అని పేర్కొన్నారు.అసలు ఆరోగ్యశ్రీ వంటి ప్రజా పథకాల ఉద్దేశం, సామాన్యులకు నాణ్యమైన వైద్యం అందించడమేనని,దీన్ని ఆసుపత్రులు లాభాపేక్షతో అనుసరించడం మానవతా విలువలకు విరుద్ధమని తీవ్రంగా వ్యాఖ్యానించారు. ఆసుపత్రుల్లో ఇలాంటి అక్రమాలు జరగాకుండా ఉండేలా,ప్రభుత్వ యంత్రాంగం వెంటనే జోక్యం చేసుకుని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# నా ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు

- ఆ ముగ్గురు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోండి
- అడిషనల్ ఎస్పీని కోరిన జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ
- ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడండి






**అనంతపురం బ్యూరో మే 24 : నవభూమి** తన ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించిన టీడీపీ ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్రబాబు, ఎంఎస్ రాజు, దగ్గుపాటి ప్రసాద్, ఇతర నాయకులపై చర్యలు తీసుకోవాలని ఉమ్మడి అనంతపురం జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ కోరారు. ఈ మేరకు వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి సాకే శైలజానాథ్, కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య, వైసీపీ పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ వేదాంతం నాగరత్న, మేయర్ మహమ్మద్ వసీం, జెడ్పీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులతో కలిసి శనివారం అడిషనల్ ఎస్పీ రమణమూర్తికి ఫిర్యాదు అందజేశారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గిరిజమ్మ మీడియాతో మాట్లాడుతూ "ఈనెల 21వ తేదీన ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతున్న సమయంలో మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌లు నా అనుమతి లేకుండా నా వ్యక్తిగత చాంబర్‌లోకి వెళ్లి దురుసుగా ప్రవర్తించారు. వాస్తవానికి ప్రస్తుత ముఖ్యమంత్రి ఫొటోతో పాటు బీసీ సామాజిక వర్గానికి చెందిన నాకు జెడ్పీ చైర్మన్‌గా అవకాశం కల్పించిన మా నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతగా ఆయన ఫోటోను నా వ్యక్తిగత చాంబర్‌లో పెట్టుకున్నా. ఒక వేళ జగన్ ఫొటో ఉండకూడదని మాకు వాళ్లు చెప్పింటే మా నాయకులతో చర్చించి నిర్ణయం తెలియజేసేవాళ్లం. అలా కాకుండా అనుమతి లేకుండా నా ఛాంబర్‌లోకి వెళ్లి దురుసుగా ప్రవర్తించారు. ఒక బీసీ మహిళ జెడ్పీ చైర్మన్‌గా ఉందన్న విచక్షణ లేకుండా జ్ఞానాన్ని మరచి నా ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. ప్రజాస్వామ్యంలో గౌరవంగా ఉన్న నాకు అవమానం జరిగేలా ప్రవర్తించడం బాధాకరం. ఈ విషయంలో జెడ్పీ అధికారులకు ఎలాంటి సంబంధం లేదు. కానీ జెడ్పీ సీఈఓను రెడ్డి అంటూ సామాజిక వర్గాన్ని దూషిస్తూ మాట్లాడి కక్షసాధింపు ధోరణిలో ఫొటోలు తీయించడం బాధాకరం. జెడ్పీ సర్వసభ్య సమావేశంలో జిల్లాలో నెలకొన్న సమస్యలపై చర్చించాల్సిన అంశాలు చాలా ఉన్నాయి. ఎమ్మెల్యేలు వాటిపై దృష్టి పెట్టాలి. ఉమ్మడి జిల్లా పరిషత్‌లో తొలి బీసీ మహిళా చైర్‌పర్సన్‌గా ఉన్న నాకే ప్రొటెక్షన్ లేకుండా అవమాన పరిచారు. ఇక సామాన్యుల పరిస్థితి ఎంటి? చంద్రబాబు, కూటమి ఎమ్మెల్యేలు ఇచ్చిన హామీలపై దృష్టిపెట్టండి. జిల్లాలో రైతాంగం అకాల వర్షాలతో నష్టపోయారు. రైతులకు ఏ పథకం అందించలేదు. మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని సక్రమంగా పరిపాలన చేయండి. ఎక్కడో అట్టడుగున ఉన్న బోయ సామాజిక వర్గానికి చెందిన నన్ను గుర్తించి జగన్‌మోహన్‌రెడ్డి పదవులు ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో ఉన్న నాయకులకు ఏం గుర్తింపు ఇచ్చారు? బీసీ మహిళలు రాజకీయంగా ఎదగకూడదని అనుకుంటున్నారా? రాయదుర్గం, గుంతకల్లు ఎమ్మెల్యేలు బీసీ సామాజిక వర్గానికి చెందిన వాళ్లే. బీసీలపై మీకు గౌరవం ఉంటే వాళ్లకు మంత్రి పదవులు ఇవ్వండి. మా జగనన్న గుర్తించడం వల్లే గతంలో గుమ్మనూరు జయరాంకు మంత్రి పదవి ఇచ్చారు. ఈ రోజు మమ్మల్ని గౌరవించారు కనుకే మేం జగనన్న ఫొటోను మా వ్యక్తిగత చాంబర్‌లో పెట్టుకున్నాం. బీసీ మహిళ చైర్మన్‌గా ఉందని మీరు ఓర్వలేకపోతున్నారు. మీ బెదిరింపులకు మేం భయపడం. భవిష్యత్‌లో జిల్లా పరిషత్ చైర్మన్‌గా నాతో పాటు జెడ్పీటీసీలకు, జెడ్పీ అధికారులకు ప్రొటెక్షన్ కల్పించాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం" అని తెలిపారు. పక్కా ప్లాన్‌తోనే ఇదంతా చేశారు..!వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ "ఈనెల 21వ తేదీన జెడ్పీ సమావేశం జరిగే సమయంలో ముగ్గురు ఎమ్మెల్యే సురేంద్రబాబు, ఎంఎస్ రాజు, దగ్గుపాటి ప్రసాద్, ఇతరులు కలిసి జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ చాంబర్‌లోకి ప్రవేశించి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫొటోను ఎలా పెడతారంటూ దుర్భాషలాడారు. వ్యక్తిగతంగా జిల్లా పరిషత్ చైర్మన్‌ను కించపరిచారు. వారిపై చర్యలు తీసుకోవాలని అడిషనల్ ఎస్పీని కోరాం. ప్రజాస్వామ్యంలో ఇది చాలా దురదృష్టకరం. రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ లేవు. స్థానిక సంస్థలనేవి ఇండిపెండెంట్ బాడీలు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు ఇండిపెండెంట్ బాడీలు. అక్కడ ముఖ్యమంత్రి ఫొటోలే ఉండాలి.. ఇతరుల ఫొటోలు ఉండకూడదన్న నిబంధన ఎక్కడా లేదు. చైర్మన్ హోదాలో కేటాయించిన గదిలో ఎవరి ఫొటోలు ఉండాలి? ఎవరివి ఉండకూడదు అనే రూల్స్ లేవు. జెడ్పీ సమావేశం జరుగుతుండగానే మధ్యలో ముగ్గురు ఎమ్మెల్యేలు ఇతర వ్యక్తులను తీసుకెళ్లి జెడ్పీ మహిళా చైర్‌పర్సన్‌ను కించపరిచేలా వ్యవహరించారు. ఎమ్మెల్యేలు తమ కాలర్స్‌కు వైర్‌లెస్ మైక్‌లు పెట్టుకుని పక్కా ప్లాన్‌తోనే ఇదంతా చేశారు. శాసన సభ్యులు జిల్లా పరిషత్‌లో అధికార మెంబర్లు కాదు. ఎంపీలు, ఎమ్మెల్యేలు గౌరవ సభ్యులు మాత్రమే. వారికి ఓటు హక్కు కూడా లేదు. ఎంపీలు, ఎమ్మెల్యేలతో ఆమె ఎన్నికల కాలేదు. కేవలం జెడ్పీటీసీలతోనే ఎన్నికయ్యారు. ఇప్పటికీ మా పార్టీకే జిల్లా పరిషత్‌లో మెజార్టీ ఉంది. ఇక్కడే కాకుండా అనంతపురం కార్పొరేషన్‌లో కూడా ఇలాంటి చర్యలకే పాల్పడ్డారు. వెంటనే బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరాం. రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో ఇప్పటికీ వైసీపీ అధికారంలో ఉంది. అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్కడక్కడా దించారు. కొన్ని చోట్ల దించాలని ప్రయత్నించారు. అందులోనూ వాళ్లు వైఫల్యం చెందారు. ఇక చేతగాక జెడ్పీ చైర్మన్ విధులను సక్రమంగా నిర్వర్తించకుండా చూడాలని చేశారు. జెడ్పీ చైర్మన్‌తో సహా జెడ్పీటీసీలను భయభ్రాంతులను చేయాలనే కుట్ర రాష్ట్రంలో జరుగుతోంది. జెడ్పీ చైర్మన్ పర్మిషన్ లేకుండా ఆమె వ్యక్తిగత చాంబర్‌లోకి వెళ్లిన కళ్యాణదుర్గం, మడకశిర, అనంతపురం ఎమ్మెల్యేలతో పాటు వీడియోలో ఉన్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం" అని తెలిపారు.కేసు బుక్ చేయండి.. విచారణ చేయండి మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య మాట్లాడుతూ " శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యుల ముందు గౌరవనీయులు అనేది ఉంటుంది. ముగ్గురు కొత్త శాసన సభ్యులు ఏం నేర్చుకున్నారు? వాళ్లకు ఏం ఎక్కువైందో నాకు అర్థం కావడం లేదు. డబ్బు ఎక్కువైందో.. అదృష్టం ఎక్కువైందో..! ఎవరైతే పాత శాసనసభ్యులు ఉన్నారో.., అనుభవజ్ఞులు ఉన్నారో వాళ్లు కొత్తవాళ్లకు నేర్పించండి. వాళ్లు వాడిని భాష, ప్రవర్తించిన తీరు ఆక్షేపణీయంగా ఉంది. పోలీస్ డిపార్ట్‌మెంట్‌ను ఒక్కటే కోరుతున్నాం. కేసు బుక్ చేయండి. విచారించండి. పునరావృతం కాకుండా చేయండి. ఎక్కడా కూడా ఇది సరైన పద్ధతి కాదు. చైర్‌పర్సన్‌కు కేటాయించిన గది అది. మీరు ఎలా వెళ్తారు? చేసే పని ఏంది? ఎక్కడైనా సరే.., పార్లమెంట్‌లో కూడా మా పార్టీకి, మాకు కేటాయించిన గదుల్లో మా నాయకుల ఫొటోలే ఉంటాయి. అది గుర్తుపెట్టుకోండి. అన్ని గవర్నమెంట్ ఆఫీసుల మీద ఈవెన్ కలెక్టర్ ఆఫీస్ మీద కూడా వీళ్లు ఇలాగే వెళ్తారు. ఎస్పీ ఆఫీస్ మినహాయింపేమీ కాదు. రేపు యూనివర్సిటీలు కూడా మినహాయింపు కాదు. చైర్‌పర్సన్ ప్రభుత్వ ఉద్యోగి కాదు. నెల జీతం తీసుకోవడం లేదు. అలవెన్స్‌లు మాత్రమే తీసుకుంటున్నారు. ఇంకా గట్టిగా మాట్లాడితే గవర్నర్ ఫొటోలే అన్ని చోట్లా ఉండాలి. ముఖ్యమంత్రికైనా, మంత్రులకైనా గవర్నర్ పేరుతోనే జీవోలు వస్తాయి. ఇక డిప్యూటీ సీఎంకు రాజ్యాంగ హోదా లేదు. చారిత్రక అవసరమో, మీ అవసరమో అలా తెచ్చి బలవంతంగా రుద్దారు. ఎక్కడా రాష్ట్రంలో ప్రభుత్వ కార్యాలయాల్లో గవర్నర్ ఫొటో కనపడడం లేదు. ఇది గవర్నమెంటా? కాదా? మేయర్ ఛాంబర్‌లోకి కూడా అలాగే వెళ్లారు. అదే 20 ఏళ్ల క్రితం నేను చూశా. మా ఆఫీస్‌ల మీద ఎమ్మెల్యేలు, ఎంపీలు దౌర్జన్యం చేస్తే ప్రజలంతా రోడ్లు ఎక్కేవాళ్లు. నేను పీడీగా ఉన్న సమయంలో కూడా జరిగింది. మాకు ప్రతీదీ రాజకీయం చేయాలని లేదు. కానీ, గౌరవాన్ని కాపాడుకోవడం ముఖ్యం. చట్టాన్ని ఎంత గొప్పవాడైనా చేతుల్లోకి తీసుకోకూడదు. సీనియర్ మంత్రులు, సీనియర్ ఎమ్మెల్యేలు ఉన్నారు. వాళ్లు కొత్తవాళ్లకు నేర్పించడండి. లేకపోతే ఏం జరుగుతుంతో టైం విల్ జడ్జ్" అని రంగయ్య తెలిపారు.

### అంగరంగ వైభవంగా

## ఎమ్మెల్యే నరేంద్రవర్మ జన్మదిన వేడుకలు

- వేగేశన పౌండేషన్ ఆధ్వర్యంలో 26 మంది దివ్యాంగులకు ట్రైసికిల్ పంపిణీ
- భారీగా తరలివచ్చిన అధికారులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు
- రక్తదానం చేసిన 156 మంది










**బాపట్ల - నవభూమి :** బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ జన్మదిన వేడుకలు శుక్రవారం బాపట్ల నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. తొలుత వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాపట్ల ఏరియా ఆసుపత్రి వారి సౌజన్యంతో ఎమ్మెల్యే వేగేశన జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్త దాన శిభిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో వేగేశన నరేంద్ర వర్మ అభిమానలు రికార్డ్ స్థాయిలో 156 మంది పాల్గొని రక్తదానం చేశారు. అలాగే వేగేశన నరేంద్ర వర్మ జన్మదినం సందర్భంగా వేగేశన ఫౌండేషన్ తరపున 25 మంది దివ్యాంగులకు ట్రై సైకిల్ పంపిణి చేశారు. ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి 70 మందికి రూ. 45,00,000 విలువ గల చెక్కులను లబ్దిదారులకు అందచేశారు. జిల్లా అధికారులు బాపట్ల నియోజకవర్గ అధికారులు బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు ,జనసేన పార్టీ, బీజేపి పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మూడు మండల పార్టీ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు రాష్ట్ర కమిటీ నాయకులు,పార్లమెంట్ కమిటీ నాయకులు,పార్లమెంట్ అనుభంద కమిటీ నాయకలు, నియోజకవర్గ కమిటీ నాయకులు,అనుబంధ కమిటీ నాయకులు,గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు అభిమానులు,ప్రజలు, భారీ ఎత్తున పాల్గొని నరేంద్ర వరకి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.



## కడపలో జరిగే మహానాడుకు తరలి రండి

### కార్యకర్తలకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపు

### మహానాడుకి జన సమీకరణపై టీడీపీ కార్యాలయంలో సమావేశం



**అనంతపురం మే 24 నవభూమి** ఈనెల 27 నుంచి కడపలో జరగనున్న రాష్ట్ర స్థాయి తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి రావాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో మహానాడుకు తరలి వెళ్లేందుకు చేయాల్సిన ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు లక్ష్మీనారాయణ జిల్లా టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈనెల 27 నుంచి మూడు రోజుల పాటు మహానాడు జరగనున్న నేపథ్యంలో ఏ రోజు అక్కడికి వెళ్లాలి కార్యకర్తలు వచ్చేందుకు వాహనాలు, భోజన సౌకర్యం వంటి వాటి గురించి చర్చించారు. అనంతపురం నియోజకవర్గం నుంచి ఎంత మంది వస్తారన్న దానిపై వివరాలు సేకరించారు. తొలి రోజు పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి, రెండో రోజు కూటమి ఏడాది విజయాలపై చర్చ, మూడో రోజు 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారని నాయకులన్నారు. అందుకే చివరి రోజు బహిరంగసభకు జిల్లా నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి మహానాడు కావడంతో పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్టు తెలిపారు. మహానాడుకు వచ్చే కార్యకర్తలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా అన్ని కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, టిడిపి సీనియర్ నాయకుడు తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, జిల్లా తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, మాజీ జడ్పీ చైర్మన్ చమన్ సాబ్ తనయుడు, టిడిపి నాయకుడు ఉమర్ ముక్తియార్, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# 51 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**కనిగిరి, మే 24 (నవభూమి)** అనారోగ్యం బారిన పడి శస్త్రచికిత్సలు చేయించుకున్న 51 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి సిఎంఆర్ఎఫ్ నుండి మంజూరైన రూ. 50,14,225/- విలువైన చెక్కులను శుక్రవారం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు, అనారోగ్యంతో బాధపడేవారికి ఒక పెద్ద ఆసరాగా నిలుస్తోందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఎంతోమందికి ఈ నిధి ద్వారా అండ లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ, తమ నియోజకవర్గంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి అండగా నిలవడం తమ బాధ్యత అని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్ధిదారులకు సకాలంలో ఆర్థిక సహాయం అందడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఇబ్బందులు లేకుండా పురపాలక శాఖలో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నాం

**నెల్లూరు,మే 24,(నవభూమి)::**మున్సిపల్ అనుమతుల కోసం అధికారులు, నాయకులు చుట్టూ తిరిగే పరిస్థితుల నుండి నేరుగా దరఖాస్తుదారుని ఇంటి వద్ద అనుమతులు మంజూరు చేసే విధానాన్ని తీసుకువస్తున్నట్లుగా రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.శనివారం నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న టౌన్ ప్లానింగ్ అనుమతులపై టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లత తదితరులతో కలసి మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలగని రీతిలో పురపాలక శాఖలో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామన్నారు.లే అవుట్ అనుమతులు, బిల్డింగ్ అనుమతులు తదితర మున్సిపల్ అనుమతుల కోసం ప్రజలను ఇబ్బంది పెట్టకుండా చేయడమే ప్రభుత్వ ఉద్యోగుల బాధ్యతయని అన్నారు. గతంలో అనుమతుల కోసం ఆన్లైన్ విధానాన్ని తీసుకొచ్చిన ఘనత తమదేనన్నారు. అవసరమైన అన్ని డాక్యుమెంట్స్ అందించిన దరఖాస్తుదారులకు 72గంటల్లో అనుమతులు మంజూరు చేయాలన్నారు.అవసరమైన పత్రాలు సమర్పించని దరఖాస్తుదారులకు ప్రత్యేక కమిటీలు నేరుగా వారి ఇళ్ల వద్దకే వెళ్లి పరిశీలించి అక్కడికక్కడే అనుమతులు మంజూరు చేసే విధానాన్ని తీసుకువస్తామన్నారు.ఇందుకోసం నెల్లూరు నుండే ప్రారంభించి రాష్ట్ర%శీ%లోని ఇతర మున్సిపాలిటీలకు విస్తరిస్తామన్నారు.గత సంవత్సరకాలంగా పురపాలక శాఖలో అనేక సంస్కరణలను తీసుకువచ్చి పలు నిబంధనలను సడలించామని,అవసరమైతే మరిన్ని సంస్కరణలను తెస్తామన్నారు.మున్సిపల్ అనుమతుల కోసం అధికారులు,నాయకులు చుట్టూ తిరిగాలనే అపోహలను పోగొట్టాలని కోరారు.నెల్లూరు నగర పాలక సంస్థలో అనుమతుల గురించి వివరిస్తూ టౌన్ ప్లానింగ్ లో అందిన దరఖాస్తుల్లో 25శాతం మందికి 3 రోజుల్లోను, 67శాతం మందికి 10 రోజుల్లోను అనుమతులు మంజూరు చేశామన్నారు.మిగిలిన వాటిలో సరైన పత్రాలు అందించిన తదుపరి మంజూరు చేస్తామని వివరించారు. రాష్ట్ర టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ ఇతర అధికారులు స్వయంగా ఆయా దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన అనుమతులు మంజూరు చేయటం అభినందనీయమన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర టౌన్ ప్లానింగ్ అడిషనల్ డైరెక్టర్లు వరప్రసాద్, శ్రీనివాసులు,మున్సిపల్ కమిషనర్ నందన్,చీఫ్ సిటీ ప్లానర్ హిమబిందు,తదితరులు పాల్గొన్నారు.





## పసుపుమయంగా మారిన

# సత్యసాయి జిల్లా టీడీపీ మహానాడు

- కార్యకర్తల సంక్షేమానికే టీడీపీ పెద్దపీట
- టిడిపి కార్యకర్తలకు వెన్నంటి ఉండి కాపాడుకుంటాం
- వైసిపి పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి
- తెలుగు తమ్ముళ్లకు ఘనమైన పండుగా ఈ మహానాడు
- పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**అనంతపురం బ్యూరో మే 24 నవభూమి** శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంలోని కప్పల బండ వద్ద ఏర్పాటు చేసిన హిందూపురం పార్లమెంట్ స్థాయి జిల్లా టీడీపీ మహానాడు అత్యంత ఘనంగా నిర్వహించారు. పుట్టపర్తిలో నిర్వహించిన హిందూపురం పార్లమెంట్ స్థాయి టీడీపీ మహానాడు పసుపు మయంగా మారింది. ముందుగా టీడీపీ నాయకులు టీడీపీ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.సత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రం కప్పలబండ వద్ద నిర్వహించిన హిందూపురం పార్లమెంట్ స్థాయి జిల్లా టీడీపీ మహానాడు కు జిల్లా పార్టీ అధ్యక్షుడు అంజినప్ప అధ్యక్షత వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీసీ, చేనేత సంక్షేమ శాఖ మంత్రి సవితా, ఎంపీ పార్థసారథి, పుట్టపర్తి ,రాప్తాడు , మడక శిర,కదిరి నియోజవర్గ ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, పరిటాల సునీత, ఎమ్మెస్ రాజు, కందికుంట వెంకట ప్రసాద్ ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప,ధర్మవరం నియోజవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్, డిసిఎంఎస్ చైర్మన్ వెంకటేష్ ,టీడీపీ ప్రజా ప్రతినిధులు,నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, మహెూన్నతమైన వ్యక్తి నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అని భావించి పేదల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించారని పేర్కొన్నారు. తెలుగు జాతి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. కార్యకర్తలకు పండగ వాతావరణాన్ని తీసుకొచ్చిన గొప్ప వేదిక మహానాడు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజలకు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు కొనసాగిస్తూనే మరో వైపు అభివృద్ధి లో ఇతర రాష్ట్రాలకు దీటుగా ఎపిని ముందుకు పోతున్న సిఎం చంద్రబాబు గారికి, కార్యకర్తల సంక్షేమం కనీసం అహర్నిశలు కృషి చేస్తున్నా మంత్రి నారా లోకేష్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 2024 ఎన్నికల్లో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ,పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చిన్నవయస్సులోనే నాపై ఎంతో బరువు బాధ్యతలు కలిగిన పుట్టపర్తి ఎమ్మెల్యే పదవిని అప్పగించి ఇంతమంది టీడీపీ కార్యకర్తల కుటుంబాన్ని ఇచ్చిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ముందుగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి శిరస్సు వంచి వందనాలు తెలుపుకుంటున్నాను. ఆయన మంచి తనం తో 30 ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలకు చేసిన సేవను గుర్తించి పుట్టపర్తి ఎమ్మెల్యే గా తనను గెలిపించారని అందుకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గారికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రజలు అనేక కష్టాలు పడ్డారని గుర్తు చేశారు. వైసీపీ అధికారంలోకి రాగానే ప్రజావేదికను కలచివేసిన తరవాత అక్కడి నుంచి రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను జగన్ ప్రభుత్వం కుప్ప కూల్చిందని పేర్కొన్నారు. చివరకు అమరావతి రాజధాని మూడుముక్కలు చేశారని గుర్తు చేశారు. దాంతో మొన్న ఎన్నికల్లో వైసీపీ 11 సీట్లకు పరిమితమైందని తెలిపారు. టిడిపి 164సీట్లతో అధికారంలోకి రావడం 12500 కోట్లతో పోలవరం నిర్మాణం 15000 కోట్లతో అమరావతి రాజధాని నిర్మాణ ప్రగతి పథంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు.



ఏపీని బంగారు రాష్ట్రంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధి చేస్తున్నాడని కొనియాడారు. భవిష్యత్తులో యువనేత నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్ర ప్రగతితోపాటు తెలుగుదేశం పార్టీ మరింత అభివృద్ధి చెందిన అవకాశం ఉందన్నారు. అయితే గత వైసిపి పాలనలో అక్రమ కేసులు ఎదుర్కొన్న కార్యకర్తలకు అండగా నిలుస్తామని ఆ కేసులన్నీ ప్రభుత్వం ద్వారా ఎత్తేసే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ , యోగలం పాదయాత్రతో యువకుల్లో ఆత్మస్థైర్యం నింపి వైసిపి గుండెల్లో భయం పుట్టించిన ఏకైక నాయకుడు నారా లోకేష్ అని పేర్కొన్నారు. కోటి మందికిపైగా సభ్యత్వం కలిగిన ఏకైక ప్రాంతీయపార్టీ దేశంలో ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం పార్టీని పేర్కొన్నారు. టిడిపి కార్యకర్తకు రూ.100 సభ్యత్వం తో రూ . 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించిన ఘనత దేశ చరిత్రలో తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాల్లో రాజకీయ చైతన్యం తీసుకొచ్చింది అన్న నందమూరి తారకరామారావు అయితే ప్రజాపాలనలో దశా దిశ కలిగిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. అభివృద్ధి అంటే టిడిపి , టిడిపి అంటే అభివృద్ధి అని నిరూపించి పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనే దేశానికి నిదర్శనమని అన్నారు. అప్పటి వైసిపి అధినేత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చంద్రబాబుపై కక్ష్య సాదింపుల చర్య తో అక్రమ కేసుల్లో ఇరికించి 53 రోజులపాటు జైల్లో పెట్టిన పాపానికి నేడు వైసిపి పార్టీ కనుమరుగయ్యే పరిస్థితి దాపురించిందని అన్నారు. కార్యకర్తల త్యాగ ఫలితమే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు కృషి చేస్తున్నారని ఆయన స్పూర్తితో పుట్టపర్తి నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తల కోసం అన్ని విధాలుగా అండగా ఉంటావని హామీ ఇచ్చారు. ఆ చివరి శ్వాస వరకు ఈ ప్రాంత ప్రజలకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. పుట్టపర్తి సత్య సాయిబాబా 100వ జయంతిని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవతో సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగ గుర్తించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ,కూటమి





ప్రభుత్వానికి ,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మరో 32 తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండాలని ముఖ్యమంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో పయనించాలని మహానాడు వేదిక ద్వారా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కోరారు.అదేవిధంగా జిల్లా మహానాడులో తీర్మానం చేసిన



పుట్టపర్తి నియోజకవర్గ సమస్యలను ఆమోదించారు.193 చెరువులను రెండు రిజర్వాలను నింపాలని వాటి భూ సేకరణ కోసం రైతులకు పరిహారం చెల్లించాలని కోరారు.పుట్టపర్తి కొత్తచెరువు బుక్కపట్నం మూడు మండలాలను కలిపి మార్చాలని కోరారు.బుక్క పట్నం చెరువు కింద రైతులకు ప్రభుత్వం ద్వారా పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.హంద్రీనీవా కాలువ 9వ ప్యాకేజీ కింద నష్టపోయిన రైతులకు పరిహారం మంజూరు చేయాలని ప్రభుత్వానికి తీర్మానం చేశారు.వైసీపీ పాలనలో టీడీపీ కార్యకర్తలపై బనాయించిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఆరు మండలం నుంచి కన్వీనర్లు టీడీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా మహానాడు ఏర్పాట్లను ఘనంగా నిర్వహించారు అక్కడికి విచ్చేసిన టిడిపి నాయకులకు కార్యకర్తలకు పెద్ద ఎత్తున బోజన సదుపాయాన్ని ,త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించారు.

# రైతులెవ్వరు అధైర్య పడొద్దు అండగా మేముంటాం

**ఇసుక దర్శి, మే 24 (నవభూమి)** అధైర్య పడవద్దని అండగా మేము ఉంటామని చివరి ఆకు వరకు కొనుగోలు చేసే బాధ్యత తీసుకుంటామని నల్లబర్లీ పొగాకు రైతులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు కింజారపు అచ్చెన్నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హామీ ఇచ్చారు. శనివారం ఇసుక దర్శిలోని టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు క్యాంపు కార్యాలయంలో పొగాకు రైతులు,ఐటీసీ కంపెనీల ప్రతినిధులు, రైతు సంఘాల నేతలతో మంత్రులు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్ ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, విజయ్ కుమార్ ,దర్శి టీడీపీ ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మీ, రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రాజశేఖర్ కమిషనర్ ఢిల్లీ రావు , మార్కెటింగ్ కమిషనర్ సునీత, టొబాకో బోర్డు చైర్మన్ యశ్వంత్, టొబాకో బోర్డు ఈడి విశ్వశ్రీ, మార్క్ ఫైడ్ రిక్రూమెంట్ స్పెషల్ ఆఫీసర్ కిషోర్, ముఖాముఖి నిర్వహించారు. తొలుత సురవరపల్లి సమీపంలోని నేషనల్ హైవే వద్ద పంట పొలాల్లోనే బల్లి మండెలను మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు గొట్టిపాటి రవికుమార్,ఎమ్మెల్యే ఏలూరి పరిశీలించారు. అనంతరం మార్టూరు పట్టణంలోని నాగరాజు పల్లి రోడ్డు లో గల ఎం ఎల్ ఏ పి )మద్ది లక్ష్మయ్య ఆగ్రో ప్రొడక్ట్స్ ఇండస్ట్రీ )ని సందర్శించారు. మాకు గ్రేడింగ్, ప్యాకింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో జరిగిన ముఖాముఖిలో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రైతుల ఆదుకోవాల్సిన బాధ్యత కంపెనీలు, ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. కంపెనీలు రైతుల శ్రేయస్సు కోసం పనిచేయాల్సిన స్పష్టం చేశారు. నల్లబార్లీ పొగాకు మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతాంగానికి అండగా నిలవాల్సిన బాధ్యత కంపెనీలదేనని పేర్కొన్నారు. రైతులు సంతోషంగా ఉండడం కంపెనీలు నిలబెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.గతంలో పొగాకు కు మంచి ధరలు పలకడంతో అటు రైతులను ప్రోత్సహించేందుకు కంపెనీలు ఊరురా తిరిగి రైతులను పొగాకు సాగుచేసేలా ప్రోత్సహించారని గుర్తు చేశారు. గతంలో వేల కోట్లు లాభాలు ఆర్జించిన కంపెనీలు ఇప్పుడు నష్టాల్లో ఉన్న రైతులను ఇబ్బందులు పెట్టడం కరెక్ట్ కాదన్నారు. కంపెనీలు పద్ధతి మార్చుకోవాల్సినదేనని పంట కొనుగోలు చేయకుంటే ఇబ్బందులు తప్పుగా హెచ్చరించారు.75 మిలియన్ కిలోల పొగాకు ఉత్పత్తి అయిందని ప్రతి చివరి ఆకు వరకు కొనుగోలు చేయాల్సిన స్పష్టం చేశారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, యువ నాయకుడు లోకేష్ ఎప్పుడు లేనివిధంగా దినిపై ఎక్కువగా దృష్టి పెట్టారన్నారు.అవసరమైతే ప్రభుత్వమే డబ్బులు వెచ్చించి రైతులను ఆదుకోవాలనే భావనలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నారని చెప్పారు.అందుకే రైతుల సమష్యలను పరిష్కరించేందుకు ఇటు ప్రభుత్వం రైతులు అటు వ్యాపారులు అందరం కూర్చుని ముఖాముఖి గా చర్చిస్తే సమష్యను పరిష్కరించవచ్చునే భావనలో తమ ప్రభుత్వం ఉందని అందుకే ఈ సమావేశం నిర్వహించినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో గత పాలన చేసిన పాలకులు ఊకదంపుడు మాటలు మాట్లాడుతున్నారన్నారు. ధరల స్థిరీకరణ నిది కేటాయిస్తామని చెప్పి చేతులెత్తేశారని ఎద్దేవా చేశారు.మేము అధికారంలోకి వచ్చిన తర్వాత స్థిరీకరణ నిధిని గత ప్రభుత్వం ఎక్కడ కేటాయించిందో పరిశీలిస్తే నాకు ఎక్కడా కనపడలేదన్నారు..మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ఉల్లిపాయలు, టమోటా రైతులకోసం స్థిరీకరణ నిదిని ఏర్పాటు చేసి ఆదుకున్నామని పేర్కొన్నారు. రైతులకు హామి ఇచ్చి ఒప్పందం చేసుకుని గిట్టుబాటు ధరలు కల్పించక పోవడం పై పొగాకు కంపెనీల ప్రతినిధులను మంత్రి అచ్చెన్నాయుడు నిలదీశారు.మీకు ఆ పరిస్థితి ఎప్పటికీ రానివ్వం అని భరోసా ఇచ్చారు.కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకునేందుకు ఈ ప్రభుత్వం ముందుంటుందన్నారు. వచ్చే సీజన్ నుండి ప్రాంతాలకు అనుగుణంగా వ్యవసాయ పంటలను డివైడ్ చేసి ప్రాధాన్యత కల్పించేలా రైతులకు అవగాహన కల్పిస్తామని తెలిపారు.పంటల మార్పిడి కి రైతులు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నామన్నారు.ప్రస్తుతం జరుగిన మీటింగ్ చాలా ప్రాధాన్యత కలదన్నారు. కాబట్టి దీనిపై వ్యాపారస్తులు సీరియస్ గా దృష్టి పెట్టి రేపటి నుండి కొనుగోలు మెదలు పెట్టాలన్నారు. లేదంటే సిఎం చంద్రబాబు ఆధ్వర్యంలో మీటింగ్ ఉంటుందని అదే జరిగితే చాలా సీరియస్ గా ఉంటుందని మంత్రి అచ్చెన్న హెచ్చరించారు.కాబట్టి కంపెనీలు పరిస్థితి అంతవరకు తెచ్చు కోకుండా కంపెనీలు కొనుగోళ్లు చేసేలా వ్యవహరించాలని కోరుతున్నానని చెప్పారు.నేను రైతులకు మాట ఇస్తున్న మెదటి గ్రేడ్ కు క్వింటాకు 12వేలు గిట్టుబాటు ధరలు లబించేలా ప్రతి రైతుపండించిన చివరి ఆకు వరకు కొనుగోలు చేపిస్తామని హామీ ఇస్తున్నామన్నారు.రైతులు ఎవ్వరూ కూడా ఆవేధనలో ఆత్మహత్యలు చేసుకోవద్దన్నారు.మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం రైతన్నల ప్రభుత్వం అన్నారు. మీరు రైతులను ఆదుకుంటే ప్రభుత్వం నుండి మీకు ఏవిధంగా సహాయం అందించాలో అందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.అవసరమైతే ప్రభుత్వం నుంచి కొంత ఆర్థిక సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.అందరూ సమన్వయంతో పనిచేసి రైతులను పరిశ్రమలు ఆదుకుందామన్నారు. రైతుల వద్ద నిల్వ ఉంటే దెబ్బతిని ఆకాశం ఉందని మీరే కొనుగోలు చేసి ప్రాసెసింగ్ చేయాలన్నారు. లోగ్రేడ్ పొగాకు కొనుగోలు చేయకుండా, గతంలో ఇచ్చిన ధరలు కల్పించకుండా బయర్స్ కంపెనీలు మమ్మల్ని దారుణంగా నష్టం వచ్చేలా చేసి..మోసంచేశారంటూ మంత్రుల వద్ద ముఖాముఖి లో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.తమ ఒక్క పర్చూరు నియోజకవర్గంలో నే వెయ్యి కోట్ల రూపాయల విలువ చేసే పొగాకు నిల్వలు ఉండిపోయాయంటూ మంత్రులు దృష్టికి తీసుకువచ్చారు.రెండు రూపాయల వడ్డి లెక్కన అప్పులు తెచ్చి 36 లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి పొగాకు పంటను సాగు చేసామన్నారు.కాని నేడు అసలు వచ్చే పరిస్థితి లేదన్నారు.ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం చొరవ చూపి మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. మీరు పండించిన వైట్ బ్లాక్ బర్లి పొగాకునంత మేమే కొంటామని ఇతర కంపెనీలకు ఇవ్వవద్దంటూ తమతో ఒప్పందం కుదుర్చుకున్న ఐటీసీ కంపెనీలు ఇప్పుడు గిట్టుబాటు ధరలు కల్పించకుండా చేతులెత్తేసి తమని నిట్ట నిలువునా ముంచారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఒక్కసారి తమను ప్రభుత్వం ఆదుకుంటే ఇక రాబోయే కాలంలో తాము పొగాకు పంటలు వేయమనీ ఈ మాయదారి కంపెనీలను తాము నమ్మమంటూ మంత్రుల ఎదుట రైతులు వాపోయారు.







# ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్టమైన భద్రత ఉండాలి

### -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

### ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**అనంతపురం, మే 24 నవభూమి** ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్ పక్కనున్న ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నెలవారీ తనిఖీల్లో భాగంగా ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈవీఎం గోడౌన్ వద్ద భద్రతా చర్యలను, లాక్ బుక్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం గోడౌన్ల వద్ద లోటుపాట్లు లేకుండా భద్రతా చర్యలను చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డిఓ, కేశవ నాయుడు, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, తహసీల్దార్ హరికుమార్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, తదితరులు పాల్గొన్నారు.



